పత్రికాప్రకటన                                                                 కాకినాడ, అక్టోబర్ 25, 2018 .

## ఆదరణ నిబంధనలలో మార్పుకు ముఖ్యమంత్రి అంగీకారం.

## కలక్టర్ల కాన్ఫరెన్స్ లో కలక్టర్ కార్తికేయ మిశ్రా విజ్ఞప్తి పై సి.యం.స్పందన.

ఆదరణ -2 పధకం అమల్లో ఈ సంవత్సరం ఈ పధకం క్రింద పనిముట్లు పొందే లబ్ధిదారులకు వచ్చే సంవత్సరం చేపట్టే స్వయం ఉపాధి పధకాలకు అర్హత లేదంటూ చేసిన నిబంధనను తొలగించాలని జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కోరారు. రాష్ట్ర రాజధానిలో రెండు రోజుల పాటు జరిగే కలక్టర్ల కాన్ఫరెన్స్‌లో గురువారంనాడు ఆదరణ పధకం పై జరిగిన సమీక్షా సమావేశంలో కలక్టర్ కార్తికేయ మిశ్రా మాట్లాడుతూ ఈ నిబంధన మూలంగా ఆదరణ పధకం అమలులో ఇబ్బందులు ఎదురౌతున్నాయని దీనిని పునః పరిశీలించాలని ముఖ్యమంత్రిని కోరారు. దీని పై రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందిస్తూ ఈ నిబంధనను తొలగించాలని వెనుకబడిన తరగతుల శాఖ ముఖ్యకార్యదర్శి ఉదయ లక్ష్మికి సూచించారు. తూర్పు గోదావరి జిల్లాలో ఆదరణ -2 పధకం క్రింద ఈ సంవత్సరంలో 40,000 మంది లబ్దదారులకు చేతి వృత్తుల కోసం పనిముట్లు అందచేయనున్నామని , ఈ పధకం అమలులో భాగంగా 10,000 మందికి పైగా మత్స్యకారులకు, మరో 10,000 మంది రజకులు, కల్లుగీత కార్మికులకు ఆపసరమైన పని ముట్లు అందజేయడానికి కూడా చర్యలు చేపట్టాలని కలక్టరు కార్తికేయ మిశ్రా ముఖ్యమంత్రిని కోరారు. దీని పై తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఈ నెల 31వతేదీన ఆదరణ మరియు ఇతర పధకాల ద్వారాఎంపికైన లబ్దిదారులకు యూనిట్లను ఆయా నియోజకవర్గాలలో పంపిణీ చేయడానికి ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఇదే మాదిరి నవంబర్ , డిశంబర్ నెలల్లో కూడా పెద్ద ఎత్తున యూనిట్ల గ్రౌండింగ్ జరగాలని అన్నారు.

( సమాచార శాఖ చే జారీ )